# జేఏసీ పోరాట ఫలితమే
# శంషాబాద్ జోన్

వివరాలు 2లో..



జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 27, డిసెంబర్ 2025 | www.prajajyothinews.com | పేజీలు :10



# జేబీ ఆర్ ఈసి హాస్టల్ భోజనంలో...
# పురుగుల కలోకలం

- పురుగుల రుచులు చూపిస్తున్న హాస్టల్ యాజమాన్యం
- ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ కన్నెత్తి చూడని వైనం
- ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు దేవరాల రాకేష్ యాదవ్
- ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు తక్షణమే హెటల్స్ హాస్టల్స్ తనిఖీ చేయాలి

మొయినాబాద్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి) మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి రెవెన్యూ గల జే బి ఆర్ ఈ సి, కళాశాలలో గల హాస్టల్ లో శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేస్తుండగా, విద్యార్థులకు పురుగుల కలోకలం, ఇది కేవలం హాస్టల్ యజమాన్యం నిర్లక్ష్యం, వలన విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టి ఘోర నేరం, లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని దోచుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడం, యజమాన్యం నిర్లక్ష్యం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు తనిఖీ చేయకపోవడం, మొదటి కారణం, కాలేజ్ యజమాన్యం విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులను బలి పశు వులుగా మారుస్తుంది, ఇలాంటి హాస్టల్స్ వల్ల విద్యార్థులకు అనారోగ్యానికి గురైతే, దానికి బాధ్యత ఎవరు వహిస్తారు,

వివరాల7లో..

## శంషాబాద్ జోన్ ఏర్పాటులో ఎమ్మెల్యే కృషి ఎనలేనిది

-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్త

ఎమ్మెల్యేను కలిసి స్వీట్లు తినిపించి, కృతజ్ఞతలు తెలిపిన శంషాబాద్ నాయకులు





## ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేసిన రాష్ట్రపతి

శేరిలింగంపల్లి, డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి): ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఈ రోజు (2025, డిసెంబ ర్ 26) న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ధైర్యసాహసాలు, సా మాజిక సేవ, పర్యావరణం, క్రీడలు, కళలు–సంస్కృతి రంగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు వీటిని అందించారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను అందుకున్న వారిని అభినందించారు. ఈ పురస్కారాలు గెలుచు కున్న బాలలు తమ కుటుంబాలకు, సమాజానికి, దేశం మొత్తానికి గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఈ పురస్కారాలు స్ఫూర్తినిస్తాయనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. వారిని ప్రోత్సహించేందుకే ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్టు ఆమె చెప్పారు. భారతీయులందరూ గౌరవించే సిక్కుల పదో గురువైన గురు గోవింద్ సింగ్, ఆయన నలుగురు కుమారులు దాదాపు 320 ఏళ్ల క్రితం.. సత్యం, న్యాయం కోసం పోరాడుతూ

వివరాలు 5లో..

## పరిగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా

-ఎమ్మెల్యే టిఆర్ఆర్



పరిగి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) పరిగి మున్సిపల్ బిసి కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ నిధుల ద్వారా 9 లక్షల వ్యయం తో సి సి రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపల్ లో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని సుమారు 50 కోట్ల రూపాయలతో రోడ్లకు అలాగే మురుగు కాలువలకు నిధులు

వివరాల7లో..

## డిసెంబర్ 28న బీసీ జన భోజనాలను విజయవంతం చేయండి

### - ముద్రబోయిన శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి,** డిసెంబర్ 28వ ఆదివారం ,హైదరాబాద్ వనస్థలిపురంలోని అనన్య ఎకో రిసార్ట్స్ టూరిజం పార్కులో బీసీ జన భోజనాలు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిస్తున్నట్లు ముద్ర బోయిన శ్రీనివాసరావు మాజీ కార్పొరేటర్ తెలిపారు రాష్ట్రంలో ఉన్న 130 బీసీ కులాల మధ్య సమన్వయం సాధించడానికి ఈ కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు ఆయన వివరించారు. ఈ కార్యక్రమానికి రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బీసీ బంధువులను ఆహ్వానించామని, అలాగే బీసీ నాయకులు మరియు వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న బీసీ ప్రజాప్రతినిధులను ప్రత్యేకంగా ఆహ్వానించామని తెలిపారు. బీసీల ఐక్యతను చాటి చెప్పాలని అన్నారు పెద్ద ఎత్తున బీసీ బంధువులు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బొమ్మ రఘురాం నేత ,చామకూర రాజు, కె.వి గౌడు, తదితరులు పాల్గొన్నారు

## ఘనంగా వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

### శుభాకాంక్షలు తెలిపిన టిపిసిసి ఉపాధ్యక్షుడు బండి రమేష్



**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రధాన సలహాదారు వేం నరేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తోటకూర వజ్రేష్ యాదవ్ తో కలిసి టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్ హాజరయ్యారు. నరేందర్ రెడ్డి కి పూలబొకే ఇచ్చి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. శాలువాతో సన్మానించారు. పార్టీలో మరిన్ని ఉన్నత పదవులు పొందాలని ఆకాంక్షించారు. నిత్యం ఆయురారోగ్య అష్టైశ్వర్యాలతో విలసిల్లాలని, సీఎం రేవంత్ రెడ్డికి పాలన లో మంచి సలహాలు ఇచ్చి ప్రజల్లో ప్రభుత్వం పట్ల మరింత గౌరవం పెరిగేలా చూడాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, ఉప్పల్ నియోజకవర్గం ఇంచార్జి పరమేశ్వర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజక వర్గం ఇన్చార్జ్ కొలన్ హనుమంత్ రెడ్డి, సీనియర్ నాయకులు భూపాతి రెడ్డి, జిహెచ్ఎంసి లో ఫ్లోలీడర్ ద్వారపల్లి రాజశేఖర్ రెడ్డి, మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా గ్రంథాలయం చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సామాన్యప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాటం చేసిన నాయకుడు వంగవీటి రంగా

### - వంగవీటి రంగా ఆశయాలను, సిద్ధాంతాలను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి



**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా కూకట్ పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణా?రావు, కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్, బీజేపీ సీనియర్ నాయకులు కాంతారావు, జనసేన కూకట్ పల్లి పార్టీ ఇంచార్జ్ ముమ్మారెడ్డి ప్రేమ్ కుమార్ తో పాటు ప లువురు ప్రముఖ రాజకీయ నాయకులు, కళాకారులు హాజరై రంగా విగ్రహానికి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మో టేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా త్యాగం, సేవాభావం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న నిబద్ధతను యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. రంగా ఆశయాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని ఆయన తెలిపారు

# జేఏసీ పోరాట ఫలితమే శంషాబాద్ జోన్

### -శంషాబాద్ ప్రజల కోరిక నెరవేరింది
### -శంషాబాద్ జేఏసీ అఖిలపక్షం నాయకులు
### - శంషాబాద్ జోన్ ను స్వాగతిస్తూ శంషాబాద్ లో జేఏసీ ఆధ్వర్యంలో టపాసులు కాల్చి, సీట్లు పంచుకొని సంబరాలు





**రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** జేఏసీ పోరాట ఫలితమే శంషాబాద్ జోన్ ఏర్పాటయిందని శంషాబాద్ జేఏసి అఖిలపక్షం నాయకులు అన్నారు. తెలంగాణ ప్రభుత్వం శంషాబాద్ జోన్ గా ప్రకటించడంతో దాన్ని స్వాగతిస్తూ శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ జేఏసీ అఖిలపక్షం ఆధ్వర్యంలో డప్పు వాయిద్యాలతో, బాణాసంచా కాల్చుతూ సీట్లు పంచుకొని జేఏసీ నాయకులు సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ శంషాబాద్ మున్సిపాలిటీ జిహెచ్ఎంసి లో వీలినం చేయడం, అనంతరం శంషాబాద్ మున్సిపాలిటీనజ చార్మినార్ జోన్ లో కలపడానికి తీవ్రంగా వ్యతిరేకిస్తూ గత పది రోజులుగా శంషాబాద్ ముద్దు, చార్మినార్ వద్దు అనే నినాదంతో శంషాబాద్ జేఏసీ అఖిలపక్షం నాయకులు పెద్ద ఎత్తున నిరసనలు ఆందోళనలు వ్యక్తం చేశారు. శంషాబాద్ లోని విద్యాసంస్థలు వ్యాపార సముదాయాల నిర్వాహకులు స్వఛ్ఛందంగా బంధువులు నిర్వహించి నిరసనలు వ్యక్తం చేశారు. దీనికి స్పందించిన ప్రభుత్వం శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడంతో శుక్రవారం పెద్ద ఎత్తున జేఏసీ నాయకులు శంషాబాద్ డప్పు వాయిద్యాలతో ఊరేగింపుగా తిరుగుతూ బాణాసంచా కాలుస్తూ సీట్లు పంచుకొని సంబరాలు చేసుకోవడం జరిగిందని అన్నారు. శంషాబాద్ ప్రజల కల నెరవేరిందని, అందరి కృషి ఫలితంగానే శంషాబాద్ జోన్ ఏర్పాటయింది అన్నారు. శంషాబాద్ జోన్ ఏర్పాటు చేయడం వల్ల ఇక్కడ ఉన్న ప్రాంతం వేగంగా అభివృద్ధి చెందుతుందని అన్నారు. జూన్ ఏర్పాటుకు కృషి చేసిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలుపుతున్నట్లు జెఏసి నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు బుచ్చిరెడ్డి,కొనమొల శ్రీనివాస్,మోహన్ రావు, జయ సింహ,పవన్ గౌడ్, సిపిఐ నాయకులు నర్రగిరి,యాదగిరి,అన్నెపు ప్రభు ముదిరాజ్, యాదవ్ సంఘం నాయకులు రుద్ర వెంకన్న యాదవ్, గోపాల్ యాదవ్, ప్రభాకర్ యాదవ్, కృష? యాదవ్, ముదిరాజ్ సంఘం భైరవుని మల్లేష్ ముదిరాజ్, రజక సంఘం అశోక రజక, నాయి బ్రాహ్మణ సంఘం ఉప్పునూతల పాండు, వర్తక సంఘం జ్ఞానేశ్వర్, విద్యార్థి సంఘాల నాయకులు జిల్లా ఆనంద్, సాగర్, మనీష్ ముదిరాజ్, వర్ధన్, ప్రణయ్, రాజు, పార్టీ నాయకులు చిన్నగాడు రాజేందర్, మంచర్ల హరికృష?,మంచర్ల శ్రీనివాస్,కొలన్ ప్రదీప్ రెడ్డి, కుమ్మరి అర్జున్, యాదయ్య, మల్లేష్,గుంటి చరణ్, వెంకట్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఉద్యమాల్లో అలుపెరుగని పోరాటం సిపిఐ

### - అనార్థులకు అభాగ్యులకు అండగా నిలిచిన సిపిఐ పార్టీ
### -సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పార్వతాలు





**రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ప్రజా ఉద్యమాల్లో అలుపెరుగని పోరాటం సిపిఐ పార్టీది అని సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు అన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ భారతదేశంలో ఏర్పడి 100 సంవత్సరాలు అవుతున్న సందర్భంగా శతవార్షికోత్సవాలను శుక్రవారం రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండల కేంద్రంలో మండల కార్యదర్శి నర్రగిరి ఆధ్వర్యంలో జరిగిన పార్టీ శతాబ్ది ఉత్సవాలలో సిపిఐ రాష్ట్ర నాయకులు పానుగంటి పర్వతాలు పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారుఅనార్తులు అభాగ్యుల కోసం ఏర్పడిన పార్టీ సీపీఐ పార్టీ అన్నారు నాడు ఏర్పడిన తొలి నాళ్లలో రాజులకు వ్యతిరేకంగా రాజరిక వ్యవస్థలకు వ్యతిరేకంగా బ్రిటిష్ వలస పాలకులకు వ్యతిరేకంగా జాతీయ ఉద్యమంలో పాల్గొ న్న కమ్యూనిస్టులు జాతీయత భావాలతో అలుపెరుగని ఉద్యమాలు నిర్వహించిన గొప్ప చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని అన్నారు. నాడు జరిగిన తెలంగాణ సాయుధ రహితంగా పోరాటంలో వేలాది గ్రామాలను విముక్తి చేసి లక్ష ఎకరాల భూములు ప్రజలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టు పార్టీది అని తెలిపారు. భూమి బుక్తి విముక్తి పోరాటాలు ఎన్నో భారతదేశవ్యాప్తంగా సిపిఐ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగిందని అన్నారు. పేదలకు ఇళ్ల స్థలాలు కావాలని ప్రభుత్వ స్థలాలలో గుడిసెలు వేయించి భూ పోరాటాలు నిర్వహిస్తున్న పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు యాదగిరి, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు అన్యపు ప్రభు ముదిరాజ్, ఏఐటియుసి మండల నాయకులు రాజు, నరేష్ నాయక్, రైతు మండల నాయకుడు శివారెడ్డి, యువజన సంఘం నాయకుడు ప్రవీణ్ గౌడ్ , బీసీ సంఘం నాయకుడు రాజేందర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు

### - ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం



**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి వేడుకలు టెంపుల్ బస్ స్టాప్ లో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం నాయకులు దాదె వెంకట్ పటేల్, ఇప్ప రాకేష్ పటేల్, పంతం వెంకటేష్ పటేల్, కుల్ల రాజు పటేల్ హాజరై రంగా విగ్రహనికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. వీరితో పాటు పగడాల వెంకటేష్, శ్యామ్, పలువురు ప్రముఖ రాజకీయ నాయకులు, కళాకారులు, సామాజిక కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వక్తలు మాట్లాడుతూ స్వర్గీయ వంగవీటి మోహన్ రంగా సామాన్య ప్రజల హక్కుల కోసం, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాడిన ధీర నాయకుడని కొనియాడారు. రాజకీయాలకు అతీతంగా ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన నేతగా రంగా గుర్తింపు పొందారని తెలిపారు. పేదలు, బడుగు వర్గాల సంక్షేమమే లక్ష్యంగా ఆయన చేసిన సేవలు నేటికీ స్ఫూర్తినిస్తున్నాయని పేర్కొన్నారు. అనంతరం కూకట్ పల్లి కాపు వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మోటేపల్లి భరత్ కుమార్ మాట్లాడుతూ వంగవీటి మోహన్ రంగా త్యాగం, సేవాభావం, ప్రజల పట్ల ఆయనకు ఉన్న అపార నిబద్ధతను నేటి యువత తెలుసుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు. రంగా ఆశయాలు, సిద్ధాంతాలు నేటి యువతకు మార్గదర్శకంగా నిలుస్తాయని, ఆయన చూపిన ధైర్యం, సామాజిక బాధ్యత ప్రతి ఒక్కరికీ ఆదర్శమని పేర్కొన్నారు. అలాగే రంగా ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాపు వెల్ఫేర్ అసోసియేషన్ నిరంతరం కృషి చేస్తుందని, సమాజంలో ఐక్యత, న్యాయం, సమానత్వం కోసం తాము ఎప్పుడూ ముందుంటామని అసోసియేషన్ నాయకులు ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కాపు వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు, మున్నూరు కాపు జర్నలిస్టు ఫోరం ప్రతినిధులు, స్థానిక నాయకులు, యువకులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని రంగా కి ఘనంగా నివాళులు అర్పించారు.

## నిపా వైరస్‌కు కొత్త ఆశ: విద్యార్థి రూపొందించిన అత్యాధునిక కంప్యూటేషన్ పద్ధతి



భారతదేశంలో నిపా వైరస్ పదే పదే ప్రజారోగ్య అత్యవసర పరిస్థితిగా మారుతోంది. అయితే వేలాది ఔషధ సమ్మేళనాలను భౌతికంగా పరీక్షించడం ఖరీదైనదే కాకుండా, చాలాసార్లు విఫలమవుతోంది. ఈ పరిస్థితిని ఎదుర్కొనేందుకు, ఇంటర్మీడియట్ (గ్రేడ్ XII) విద్యార్థి విహాన్ అగర్వాల్ ఒక వినూత్నమైన "బహుస్థాయి కంప్యూటేషన్ పైప్‌లైన్"ను అభివృద్ధి చేసి, సాంప్రదాయ పద్ధతుల కంటే వేగంగా ప్రభావవంతమైన చికిత్సలను గుర్తించే మార్గాన్ని చూపించాడు.

సాధారణ కంప్యూటర్ స్క్రీనింగ్‌లో ఉండే "గ్యాంబుల్" విధానాన్ని విహాన్ పూర్తిగా తిరస్కరించాడు. బదులుగా, వైరస్ ప్రోటీన్‌ను స్థిరమైన ఆకారంగా కాకుండా, ఎప్పటికప్పుడు మారుతూ ఉండే (ఫ్లెక్సిబుల్) లక్ష్యంగా పరిగణించే విధానాన్ని రూపొందించాడు. ఇది ఖచ్చితమైన అంచనాలకు అత్యంత కీలకమని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తన విధానం శాస్త్రీయంగా నమ్మదగినదని నిరూపించేందుకు, ఆయన "డికాయ్స్" (నకిలీ ఔషధ అభ్యర్థులు)తో వ్యవస్థను పరీక్షించి, నిజమైన ప్రభావవంతమైన సమ్మేళనాలను యాదృచ్ఛిక ఫలితాల నుంచి గణాంకపరంగా స్పష్టంగా వేరు చేయగలదని చూపించాడు.

ఈ పరిశోధన ఫలితంగా, ప్రయోగశాలల్లో (ఇన్ విట్రో) పరీక్షలకు సిద్ధంగా ఉన్న, ధృవీకరించబడిన ఔషధ సమ్మేళనాల ప్రాధాన్య జాబితా సిద్ధమైంది. సులభంగా అందుబాటులో ఉండే చిన్న అణు నిరోధకాలను (స్మాల్-మాలిక్యూల్ ఇన్హిబిటర్లు) అందించడం ద్వారా, ఐసిఎంఆర్ వంటి జాతీయ పరిశోధనా సంస్థలు ఊహాగానాలను పక్కనపెట్టి, నేరుగా అత్యంత సాధ్యమైన చికిత్సల పరీక్షలను ప్రారంభించవచ్చు.

ఈ ప్రాజెక్ట్ శాస్త్రీయ ప్రాముఖ్యతను బోస్టన్‌కు చెందిన సానోఫీ మాజీ పరిశోధకురాలు ఆశి గుప్తా ప్రశంసించారు."ఇక్కడ అనుసరించిన పద్ధతుల కట్టుదిట్టత ప్రత్యేకమైనది. నిజంగా ప్రయోగాత్మక పరిశీలనకు అర్హమైన ధృవీకరిత అభ్యర్థులను ఇది అందిస్తోంది" అని ఆమె వ్యాఖ్యానించారు.

# ప్రజా సమస్యలకు కమ్యూనిజమే పరిష్కారం

### - సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎం డి యూసుఫ్



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి)** భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ 101 వ ఆవిరావే దినోత్సవం సందరరేగా నేడు కుత్బుల్లాపూర్ మండలంలోని వివిధ ప్రాంతాలలో సిపిఐ ష తాకం ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా సిపిఐ జాతీయ సమితి సభ్యులు ఎండి యూసుఫ్, జిల్లా కార్యదర్శి ఉమామహేశ్ పాల్గొని కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో భారత కమ్యూనిస్టు పార్టీ ఆవిరావేం జరిగిందని భారతదేశ స్వాతంత్రం కోసం ప్రజల్ని సమీకరించి బ్రిటిష్ వారిని ఈ దేశం నుండి తరిమి కొట్టడానికి ప్రముఖ పాత్ర పోషించిందని అదేవిధంగా బ్రిటిష్ వారు వదిలిపెట్టిన సంస్థానాలను భారతదేశంలో విలీనం అయ్యేందుకు తెలంగాణలో సాయుధ పోరాటం నిర్వహించి నిజాం రజాకారులను తరిమి 10 లక్షల ఎకరాలను పంచినటువంటి చరిత్ర కమ్యూనిస్టు పార్టీ ఉన్నదని ఈ దేశంలో సోషలిస్టు వ్యవస్థ ఏర్పాటు చేయడమే సిపిఐ పార్టీ లక్ష్యం అని అన్నారు. ప్రజలందరికీ ప్రభుత్వమే విద్యను,వైద్యాన్ని, ఉపాధిని కల్పించాలని, దున్నేవానికి భూమి, అన్ని వనరుల పైన ప్రభుత్వానికే చెందాలని, ప్రజలందరికీ అన్ని రకాల సౌకర్యాలు కల్పించవచ్చని అలాంటి వ్యవస్థను కోరుకునే ఏకైక పార్టీ కమ్యూనిస్టు పార్టీ మాత్రమేనని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలు ప్రజలను కులం మతం గా విడగొట్టి తమ రాజకీయ పబ్బన్ని గడుపుకుంటున్నాయని కావున కమ్యూనిస్టు పార్టీ లక్ష్యాన్ని ప్రజలందరికీ వివరించి కమ్యూనిస్టుల వైపు వచ్చేలా చూడాలని అన్నారు. ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలలో ప్రజలు పెట్టుబడిదారీ వ్యవస్థను తిరస్కరించి దాని దుష్పలితాలను అనుభవించి కమ్యూనిజమే అన్ని సమస్యలకు పరిష్కారం అని భావించి అనేక దేశాలలో కమ్యూనిస్టులకు అధికారమిస్తున్నారని అదే ఒరవడితో భారత దేశంలో కూడా కమ్యూనిజమే ప్రత్యామ్నాయంగా ఏర్పడుతుందని దానికోసం కార్యకర్తలు అంత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమాలకు మండల కార్యదర్శి కే స్వామి, సహాయ కార్యదర్శులు హరినాథ్ రావు రాములు నాయకత్వం వహించగా సీనియర్ నాయకులు ఏసురత్నం సి వెంకటేష్,నరసయ్య, దుర్గయ్య ఏఐటియుసి కార్యదర్శి వి శ్రీనివాస్, మహిళా సమైక్య జిల్లా అధ్యక్షురాలు హైమావతి ప్రజానాట్యమండలి అధ్యక్షుడు ప్రవీణ్, బాబు కోశాధికారి సదానంద్, సిపిఐ శాఖ కార్యదర్శిలు సాయిలు,బక్కరి మల్లేష్, కృష?, నరసయ్య ,వీరస్వామి, శ్రీనివాస్ చారి సహదేవరెడ్డి,కే వెంకటేష్, కొండయ్య, నరేంద్ర చారి,సిపిఐ నాయకులు నరసింహారెడ్డి, రమేష్, భాస్కర్, యూసుఫ్, రామ్ రెడ్డి, సుధాకర్, రామచంద్ర రెడ్డి, నరేష్, ఇమామ్, చంద్రయ్య, నాగే చారి,రాజు, వంశీ, అహ్మద్,శ్రీనివాస్ చారి, మల్లయ్య, చంద్రయ్య తో పాటు కార్యకర్తలు వివిధ శాఖల్లో పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందరరేగా గుబురు గుట్ట కార్యకర్త కృష?చారి పార్టీకి 800 రూపాయలు విరాళం ఇవ్వడం జరిగింది.




# బిఅర్ఎస్, పోరాట ఫలితమే శంషాబాద్ జోన్ ఏర్పాటు

### శంషాబాద్ కు 10 సంవత్సరాల పాటు పన్నుల మినహాయింపు ఇవ్వాలి

### -రాష్ట్ర పోలీషన్ బోర్డు మాజీ సభ్యుడు, బిఆర్ఎస్ నాయకులు కోలన్ ప్రదీప్ రెడ్డి



**రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** బిఅర్ఎస్, పోరాట ఫలితమే శంషాబాద్ జోన్ ఏర్పాటు జరిగిందని రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డ్ మాజీ సభ్యుడు,బిఆర్ఎస్ నాయకులు కొలన్ ప్రదీప్ రెడ్డి అన్నారు. రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మున్సిపాలిటీతో పటు 19 మున్సిపాలిటీలు మరియు 7 కార్పొరేషన్ జిహెచ్ఎంసి లో విలినంతో శంశాబాద్ లో గత 15 రోజులగు బిఆర్ఎస్ పార్టీతో పాటు వివాద సంఘలు నాయకులు అనేక పోరాటలు చేయడం తో ప్రభుత్వం దిగొచ్చి శంషాబాద్ జోన్ ఏర్పాటు చేసింది. శంషాబాద్ జోన్ ఏర్పాటును స్వాగతిస్తూ శుక్రవారం కొలన్ ప్రదీప్ రెడ్డి నివాసంలో బాణాసంచా కాల్చి, సీట్లు పంచుకొని సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిహెచ్ఎంసి లో శంషాబాద్ మున్సిపాలిటీతో పటు ఇప్పటి వరకు అభివృధికి నాచోకొని గ్రామాల కలవడంతో జిహెచ్ఎంసి అసెస్మెంట్స్ తో ప్రజలకు చాల ఇబంది కలుగుతుందని, దీనిపై ప్రభుత్వం అలోచించి ప్రజల పై పన్నులభారం రాబోయే 10 సంవత్సరాలు వరకు పన్నులను మినహాయించాలని అన్నారు. అదేవిదంగా శంశాబాద్ కు గుది బండగా మరీనా 111 జిఓను పూర్తిగా తొలగించి శంషాబాద్ ప్రజలకు న్యాయం చేయాలనీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. జిహెచ్ఎంసిలో ఇస్తునట్టుగానే ప్రజలకు ఉచిత నీటి సరఫరా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు మంచర్ల శ్రీనివాస్ ,జిల్లా నాయకులూ చిన్నగాండు రాజేందర్ , బైరమోని మలేష్ ముదిరాజ్,గుంటి చరణ్,శంకర్ రెడ్డి ,మాడపాటి నరేందర్,శ్రీకాంత్ యాదవ్,శివ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ వంగవీటి మోహన రంగ వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష్ణ





**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి)** కుత్బుల్లాపూర్ నియోజకవర్గం నిజాంపేట్ కార్పొరేషన్ పరిధి ప్రగతి నగర్ లో ఈరోజు శ్రీ వంగవీటి మోహన రంగా వర్ధంతి సందరరేగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్న కుత్బుల్లాపూర్ నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు శంభీపూర్ క్రిష? . ఈ సందరరేగా వారి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. వారు మాట్లాడుతూ వంగవీటి మోహన రంగ ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు.. మున్సిపల్ సిబ్బందికి దుప్పట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ గాజుల సుజాత, మాజీ కోఆప్షన్ సభ్యులు చంద్రగిరి సతీష్, కమిటీ సభ్యులు బోనం నాయుడు, లచ్చిబాబు, రాఘవేంద్ర ప్రసాద్, పవన్, ప్రసాద్, చిన్న రాంబాబు, వెంకట్రావు, రమణ, సత్యనారాయణ, చంటి, నరేంద్ర మరియు కమిటీ సభ్యులు స్థానికులు, తదితరులు పాల్గొన్నారు..

## మృతురాలి కుటుంబానికి ఆర్థిక సాయం



**కేశంపేట ఆగస్టు 26 (ప్రజా జ్యోతి)** కేశంపేట మండల పరిధిలోని లేమామిడి గ్రావానికి చెందిన పాలోజు యాదమ్మ కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ గురువారం మృతి చెందింది. ఈ విషయాన్ని తెలుసుకున్న యువ నాయకులు దిద్దెల రఘుపతి మృతురాలి కుటుంబనికి. సానుభూతి తెలిపి భరోసా కల్పించా టరు. కుటుంబ సభ్యుల కు అన్ని విధాలుగా అండగా ఉంటామని అన్నా రు. అనంతరం అంత్యక్రియల నిమిత్తం ఆర్థిక సహాయంగా 5వేల రూపాయలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టి,బా లాజీ ,బి,బాలకృష?య్య,టి కిషన్,కే వెంకటేష్,మాండ్ల నరసింహ,ని ,వెంకటయ్య,జి,శీను, ఎన్,రమేష్,బి,రాజశేఖర్,బోయ జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఛాంపియన్ సినిమా విజయోత్సవ వేడుకలు.



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి)** హీరో శ్రీకాంత్ తనయుడు హీరో రోషన్ నటించిన ఛాంపియన్ సినిమా డిసెంబర్ 25వ తేదీన విడుదలై ఘన విజయాన్ని సాధించింది. ఈ సినిమా విజయోత్సవం సందరరేగా శుక్రవారం నాడు చింతల్ లోని షా సినిమా థియేటర్ లో పంబీ వాసు 40 మంది సిబ్బందికి చీరలు, బట్టలు పంపిణీ చేశారు. హీరో శ్రీకాంత్ స్నేహితుడు పంబి వాసు, అతని స్నేహ బృందం ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఛాంపియన్ సినిమా హిట్ అయిన సందరరేగా ఆనందోత్సాహాలతో కేక్ కట్ చేసి ఉద్యోగులకు దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందరరేగా పంబి వాసు మాట్లాడుతూ, తన స్నేహితుని తనయుడు హీరో రోషన్ కు శుభాకాంక్షలు తెలుపుతూ, భవిష్యత్తులో మరిన్ని సినిమాలు తీసి విజయాల్ని సాధించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కూకట్ పల్లి ప్రెస్ క్లబ్ ఉపాధ్యక్షుడు బంటు ప్రవీణ్, మహేందర్, శ్రీనివాస్, గణేష్ ,సాజిత్, విష?, నవీన్ ,సంతోష్, ఉపేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# శంషాబాద్ జోన్ ఏర్పాటులో ఎమ్మెల్యే కృషి ఎనలేనిది

**-కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్త**

**ఎమ్మెల్యేను కలిసి స్వీట్లు తినిపించి, కృతజ్ఞతలు తెలిపిన శంషాబాద్ నాయకులు**





**రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** శంషాబాద్ ప్రత్యేక జోన్ ఏర్పాటు కోసం ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ చేసిన కృషి ఎనలేనిదని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గణేష్ గుప్త అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం శంషాబాద్ ను జోన్ గా ప్రకటించడంతో శుక్రవారం దుర్గానగర్ లోని ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నివాసంలో నార్సింగి మార్కెట్ కమిటీ మాజీ చైర్మెన్ దూడల వెంకటేష్ గౌడ్ ఆధ్వర్యంలో శంషాబాద్ కు చెందిన మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు పెద్దఎత్తున ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ను కలిసి శాలువాతో సన్మానించి స్వీట్లు తినిపించారు. ఈ సందరరేగా మాట్లాడుతూ.... రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే గా ప్రకాష్ గౌడ్ ఉండడం తమ అదృష్టమని ఆయన హయాంలో ఎంతో అభివృద్ధి చెందిందని పేర్కొన్నారు. శంషాబాద్ జోన్ గా ప్రకటించాలని స్థానికులు డిమాండ్ చేయడంతో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ తన వాయిస్ ని జిహెచ్ఎంసి కౌన్సిల్ హాల్లో వినిపించి సిఎంను మేపించి సాధించాడని అన్నారు. ఆయనకు శంషాబాద్ ప్రజానికం ఎల్లప్పుడు అండగా ఉంటుందని ఆనందం వ్యక్తం చేశారు. శంషాబాద్ ను మరింత అభివృద్ధి చేయాలని ఎమ్మెల్యేకు సూచించారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ రెడ్డి,దూడల వెంకటేష్ గౌడ్,ఆయిల్ కుమార్, జహంగీర్ ఖాన్,శ్రీనివాస్ గౌడ్, అంజద్,చెన్నం అశోక్, శ్రీనివాస్ గౌడ్, శ్రీకాంత్ గౌడ్,నాగేష్,జంగయ్య,సురేష్, రాములు,జ్ఞానేశ్వర్ ముదిరాజ్,తాజ్ బాబా,నందు,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# గాజులరామారంలో వంగవీటి మోహన్ రంగా 37వ వర్ధంతి తెలంగాణ సాయి ఘన నివాళులు



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి)** బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిఅలు పెరుగని ప్రజాపోరాటంలో అసువులు బాసిన మహోన్నత యోధుడు స్వర్గీయ శ్రీ వంగవీటి మోహన రంగా 37వ వర్ధంతి సందరరేగా ఆ మహనీయునికి ఇవే మా ఘన నివాళులుజోహార్ వంగవీటి మోహన రంగా పేదలు, వెనుకబడిన వర్గాల అభివృద్ధికి విశేషమైన కృషిచేసి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజకీయాల్లో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న వంగవీటి మోహన రంగా సేవలు మరువలేనివని గాజుల రామారం డివిజన్ బిఆర్ఎస్ నాయకులు తెలంగాణ సాయి అన్నారు. వంగవీటి మోహన రంగా వర్ధంతిని పురస్కరించుకొని గాజుల రామారం డివిజన్ ఉషా ముళ్ళపూడి సమీపంలో రంగా సెంటర్ లో వంగవీటిమోహన్ రంగా విగ్రహానికి సీనియర్ నాయకులు తెలంగాణ సాయి పూలమాల వేసి అంజలి ఘటించారు. ఈకార్యక్రమంలో సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆంజనేయులు,నవీన్, నాగభూషణం,తదితరులు పాల్గొన్నారు..

# రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లు అమలు చేయాలి

**ఎస్ సి రిజర్వేషన్లు సాధించేవరకు పోరాటం చేస్తాం.**

**మహా ఎమ్ ఆర్ పి ఎస్ యువ నాయకులు బి ఎస్ ఆర్ నాని**

**జనాభా దామాషా ప్రకారం 8 వార్డులు కేటాయించాలి**

**మహా ఎంఆర్పీఎస్ డిమాండ్**



**కుత్బుల్లాపూర్ డిసెంబర్ 26(ప్రజా జ్యోతి)** రాబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (జీహెచ్ఎంసీ) ఎన్నికల్లో దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ రిజర్వేషన్లను తప్పనిసరిగా అమలు చేయాలని మహా ఎంఆర్పీఎస్ ఆధ్వర్యంలో రౌండ్ టేబుల్ సమావేశం విజయవంతం అయ్యింది. జగద్గిరిగుట్ట 126 డివిజన్ ముక్దుం నగర్ సాయి బాబా ఫంక్షన్ హాల్ లో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశం లో మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర యువ నాయకులు బి ఎస్ ఆర్ నాని మాట్లాడుతూ జనాభా దామాషా ప్రకారం ఎస్–సీ వర్గాలకు తగిన న్యాయం చేయాలని, వార్డుల డెలిమిటేషన్‌లో జరిగిన అన్యాయాన్ని సరిదిద్దాలని మహా ఎమ్ ఆర్ పి ఎస్ గా ప్రభుత్వాన్ని కోరారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో తాజాగా చేపట్టిన డెలిమిటేషన్ ప్రకారం మొత్తం 300 వార్డులు ఏర్పాటు కాగా, అందులో కుత్బుల్లాపూర్ నియోజకవర్గానికి 30 వార్డులు కేటాయించారు. అయితే గతంలోనూ, ఇప్పుడు కూడా ఈ నియోజకవర్గంలో ఎస్సీ రిజర్వేషన్లు సరైన విధంగా అమలు చేయలేదని మహా ఎమ్ ఆర్ పి ఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ముత్యపాగ నర్సింగ్ రావ్ మాదిగ ఆరోపించారు. దళితుల జనాభా దామాషా ప్రకారం ఎస్సీ జనాభా 20 శాతం ఉన్నప్పటికీ, వారికి తగిన ప్రాతినిధ్యం కల్పించకపోవడం ప్రజాస్వామ్య సూర్తికి విరుద్ధమని తెలిపారు. 8 రిజర్వుడ్ సీట్లు, జనరల్ స్థానాలలో లో ఒకటి దళితులకీ ఇవ్వాలిని అన్ని రాజకీయ పార్టీలకు మీడియా ముఖంగా విజ్ఞప్తి చేశారు. జనాభా దామాషా ప్రకారం కనీసం 8 వార్డులను ఎస్సీకి రిజర్వ్ చేయాలని, అదేవిధంగా జనరల్ వార్డులలో ఒకటిని ఎస్సీ అభ్యర్థికి కేటాయించాలని దళిత సంఘాల మాజీ అధ్యక్షుడు కిషన్ రావ్ డిమాండ్ చేశారు. ఇది ఎస్సీ వర్గాలకు రాజకీయ భాగస్వామ్యం కల్పించేందుకు అత్యంత అవసరమని 50 దళిత సంఘాలు తీర్మానం చేశాయని పేర్కొన్నారు. అనుమకొండ ప్రేమ కుమార్ మాదిగ మాట్లాడుతూ రాబోయే జి ఎచ్ ఏం సి ఎలక్షన్ లో అన్ని రాజకీయ పార్టీలు మొదటి ప్రాధాన్యత దళిత ఉద్యమకారులకు ఇవ్వాలని, అన్ని రాజకీయ పార్టీలలలో ఉన్న దళిత నాయకులకు కేటాయించాలి డిమాండ్ చేశారు. కుత్బుల్లాపూర్ సీనియర్ బి ఆర్ ఎస్ నాయకులు, ముత్యపాగ నర్సింగరావు మాట్లాడుతు రిజర్వేషన్ సాధన కోసం జోనల్ కమిషనర్, హైదరాబాద్ కమిషనర్,అధికారులు వద్దకు కమిటీ అందరితో పాటు కలిసి మన కుత్బుల్లాపూర్ లో రిజర్వేషన్ల సాధనకై ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలియచేశారు. జి ఎచ్ ఏం సి ఎలక్షన్ రిజర్వేషన్ సాధన సమితి స్టీరింగ్ కమిటీ ఏర్పాటు ఈ లక్ష్య సాధన కోసం కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రిజర్వేషన్ సాధన కోసం స్టీరింగ్ కమిటీ ఏర్పాటు చేసినట్లు ఎస్ సి సెల్ నాయకులు కె చెన్నయ్య తెలిపారు. ఎస్సీ హక్కుల కోసం అన్ని దళిత సంఘాలను, ప్రజాసంఘాలను ఏకతాటిపైకి తీసుకొచ్చి ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి, రాబోయే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎస్సీ వర్గాలకు న్యాయమైన రిజర్వేషన్లు అమలు చేయకపోతే, పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో శేరిలింగంపల్లి మహా ఎమ్ ఆర్ పి ఎస్ నాయకులు అశోక్పేరవలి నరేష్, సి ఎచ్ దాసు, రామచందర్, కుమార స్వామి, తలారి చైతన్య, సీనియర్ దళిత నాయకులు జోగు వెంకట్, కుత్బుల్లాపూర్ మాదిగ జర్నలిస్ట్ ఫోరమ్ అధ్యక్షుడు పి. గణేష్, నరేష్, రవీందర్,సుమారు 50 మంది దళిత నాయకులు పాల్గొన్నారు.

# బాలాజీ నగర్ లో ఘనంగా మాజీ ప్రధానమంత్రి వాజపేయి జయంతి ఉత్సవాలు



**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** కూకట్ పల్లి నియోజకవర్గం, బాలాజీ నగర్ డివిజన్ పరిధిలోని విజయదుర్గా టిఫిన్ సెంటర్ సమీపంలో భాజపా డివిజన్ అధ్యక్షులు వినోద్ కుమార్ గౌడ్ ఆధ్వర్యంలో భారతరత్న, భారత మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి 101వ జయంతి ఉత్సవాలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి అసెంబ్లీ, నిజామాబాద్ జిల్లా బిజెపి ఇంచార్జ్ మాధవరం కాంతారావు, తెలంగాణ రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు సూర్యరావు హాజరై వా జపేయి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం జిహెచ్ఎంసి పారిశుద్ధ్య కార్మికులకు ఉచితంగా స్వెటర్లను పంపిణీ చేశారు. ఈ సందరరేగా ఇంచార్జి మాధవరం కాంతారావు మాట్లాడుతూ మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి దేశానికి చేసిన సేవలకు గాను భారత ప్రభుత్వం ఆయనకు భారతరత్న ఇచ్చి గౌరవించింది, ఆయన చేసిన అభివృద్ధి పనులు లక్షలాది మంది భారతీయుల జీవితాలను ప్రభావితం చేశాయని అన్నారు. ఆయన్ని స్మరించుకుంటూ మోడీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం డిసెంబర్ 25న 'సుపరిపాలన దినోత్సవంగా' జరుపుకుంటుందని గుర్తు చేస్తూ, దేశ ప్రజలందరికి ఈ సందరరేగా కాంతారావు సుపరిపాలన దినోత్సవ శుభాకాంక్షలను తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నేతలు సూర్యారావు, శ్రీకర్ రావు, వినోద్ గౌడ్, భగవంత్ రెడ్డి, సంతోష్, సోమశేఖర్ రెడ్డి, వినోద్, తోట రమేష్, ఆకుల రాము, రవి కుమార్, కర్ర వేణు గోపాల్, కోటేశ్వరరావు, అర్జున్, సూరిబాబు, ప్రేమ్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో శంషాబాద్ కు న్యాయం జరిగింది

**-మాజీ కౌన్సిలర్, శంషాబాద్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్**

**-శంషాబాద్ ను ప్రత్యేక జోన్ గా ఏర్పాటు చేయడంతో కాంగ్రెస్ పార్టీ నాయకులు సంబరాలు**





**రాజేంద్రనగర్, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** ప్రజా ప్రభుత్వంలో శంషాబాద్ కు న్యాయం జరిగిందని శంషాబాద్ మాజీ కౌన్సిలర్ మున్సిపాలిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంజయ్ యాదవ్ అన్నారు. శంషాబాద్ ను ప్రత్యేక జోన్ గా ప్రకటించడంతో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శంషాబాద్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు బాణాసంచా కాలుస్తూ సంబరాలు చేసుకున్నారు. ఈ సందరరేగా మాట్లాడుతూముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్, రంగారెడ్డి జిల్లా ఇన్చార్జ్ మంత్రి శ్రీధర్ బాబు,రాజేంద్రనగర్ స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, రంగారెడ్డి జిల్లా పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి, ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ జ్ఞానేశ్వర్ ముదిరాజ్ లకు ధన్యవాదాలు తెలిపారు. అంతర్జాతీయ విమానాశ్రయము,ఔటర్ రింగ్ రోడ్ నేషనల్ హైవే ఉన్న ఈ ప్రాంతాన్ని జోన్ గా ఏర్పాటు చేస్తే బావుంటుందని శంషాబాద్ మున్సిపల్ ప్రజల కోరిక మేరకు హైదరాబాద్ ఇన్చార్జ్ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ గౌడ్ ప్రత్యేక చొరవతో శంషాబాద్ జోన్ ఏర్పడిందని అన్నారు. ప్రజల అభిప్రాయాన్ని కాంగ్రెస్ పార్టీ గుర్తిస్తుందని వారికి ఏమి కావాలో అదే చేస్తుందని అన్నారు. ఇది నిజమైన ప్రజాప్రభుత్వం, ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు కల్పిస్తూ మెరుగైన జీవన విధానాన్ని అందించడంలో కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో శంషాబాద్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు శంషుద్దీన్, లింగం యాదవ్, మహమ్మద్ తాజ్, మహమ్మద్ నజురుద్దీన్ , బొబ్బిలి శేఖర్, శ్రీధర్ యాదవ్, మహమ్మద్ అక్రమ్ ఖాన్, సురేందర్,గుంటి ప్రవీణ్, మహమ్మద్ గని , మణికంఠ యాదవ్,ఉమా మహేష్, పెద్దగండు శ్రీధర్, సతీష్ రుక్మారాజ్, నీరటి నరసింహ, అంజయ్య యాదవ్ బొబ్బిలి దయానంద్, రాజేష్, అశోక్, అభిషేక్ యాదవ్, మనోహర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రైతులను మోసం చేస్తున్న వాయుపుత్ర రైస్ మిల్ నిర్వాహకులు

- 2 లేదా 3 క్వింటాల బియ్యందోచుకుంటున్నా
- కోళ్లపడకల్ రైస్ మిల్ యజమాన్యం
- తక్షణమే కోళ్లపడకల్ రైస్ మిల్ సీజ్ చేయాలి
- రైతులను మోసం చేయడం అప్పటి నుండి జరుగుతుందో విచారణ జరిపించాలి





**మహేశ్వరం, డిసెంబర్ 26, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం మండలం కోళ్లపడకల్ గ్రామంలోని వాయుపుత్ర రైస్ మిల్‌లో అక్రమాలు జోరుగా సాగుతున్నాయి. బియ్యం పట్టించడానికి వచ్చే రైతుల నుంచి 2 నుంచి 3 క్వింటాల్ వరకు బియ్యాన్ని అక్రమంగా దోచుకుంటున్నారు. ఈ మోసానికి గురైన రైతులు అధికారుల నుంచి తీవ్ర చర్యలు, మిల్ సీజ్ చేయాలని కోరుతున్నారు.రైస్ మిల్‌కు బియ్యం తీసుకువచ్చే రైతులు తమ నుంచి తక్కువ మొత్తం బియ్యం ఎందుకు వస్తుందని అడిగినప్పుడు యాజమాన్యం అంతే వస్తాయి, ఎవరికైనా చెప్పుకోండి. అంటూ పొంతన లేని సమాధానం ఇస్తోంది. ఈ రకమైన మోసాల వల్ల రైతులు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. 'ఇలాంటి అక్రమాలు ఆపాలంటే మిల్‌ను సీజ్ చేయాలి అంటూ రైతులు డిమాండ్ చేస్తున్నారు.స్థానికంగా ఈ రైస్ మిల్‌పై ఎన్నో ఫిర్యాదులు వచ్చినా, అధికారుల చర్యలు లేకపోవడం గ్రామవాసుల్లో కలిగించిన ఆగ్రహాన్ని మరింత పెంచుతోంది. సంబంధిత అధికారులు ఈ విషయంలో త్వరగా చర్య తీసుకోవాలని రైతులు కోరుతున్నారు. తక్షణమే రైతులను మోసం చేస్తున్న రైస్ మిల్లు సీజ్ చేయాలని అధికారులను కోరారు.

# వంగవీటి రంగ ఒక కులానికి, వర్గానికి చెందిన నాయకుడు కాదు

- బడుగు, బలహీన వర్గాల ప్రజల గుండెల్లో స్థిర స్థాయిగా నిలిచిన వ్యక్తి వంగవీటి రంగ
- టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్‌పల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్



**కూకట్ పల్లి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి) :** బడుగు, బలహీనవర్గాల ప్రజలకు అవసరమైన సహాయం చేసేందుకు వంగవీటి రంగా ఎప్పుడూ ముందుండేవారని టిపిసిసి ఉపాధ్యక్షుడు, కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బండి రమేష్ కొనియాడారు. రంగా 37వ వర్ధంతి సందర్భంగా ఆయన అభిమానులు కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలో గల కెపిహెచ్బి కాలనీ బస్టాండ్ లో ఉన్న రంగా విగ్రహం వద్ద నివాళి కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి బండి రమేష్ స్థానిక కాంగ్రెస్ నాయకులతో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. రంగా విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు సేవ చేస్తూ అండగా ఉండే రంగా ఆశయాలను ఆదర్శంగా తీసుకొని మన పార్టీ నాయకులు ముందుకు సాగాలని రమేష్ పిలుపునిచ్చారు. రంగా ఒక కులానికో వర్గానికో మాత్రమే నాయకుడిగా తాను భావించడం లేదన్నారు. ఈ సందర్భంగా నిర్వాహకులు అన్న సంతర్పణ నిర్వహించారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ లక్ష్మయ్య, కూకట్ పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షుడు శేరి సతీష్ రెడ్డి, తూము వినయ్ కుమార్, గొట్టుముక్కల వెంకటేశ్వరరావు, బి బ్లాక్ అధ్యక్షుడు తూము వేణు, కరుణాకర్ నాయుడు, గంధం రాజు, రాఘవేంద్ర, ఎల్ రాజా, తూము సంతోష్, ఫణి కుమార్, అక్బర్, భాస్కర్, అప్పారావు, భరత్, రంగమోహన్, పృధ్వి, రజిత, రేష్మ, సుజాత, రంగా అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలి

## బాలాపూర్ మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి

**మహేశ్వరం, డిసెంబర్ 26,(ప్రజా జ్యోతి)** ఎంతోమంది త్యాగధనుల కృషితో 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న భారత కమ్యూనిస్టు పార్టీ శతాబ్ది ఉత్సవాలను జయప్రదం చేయాలని సిపిఐ జాతీయ నాయకులు కామ్రేడ్అజీజ్ పాషా సిపిఐ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి అన్నారు. ఈరోజు బాలాపూర్ మండలం లెనిన్ నగర్ లో మండల కార్యదర్శి ముకుందం గారి చంద్రశేఖర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో సీపీఐ జాతీయ నాయకులు అజిజ్ పాషా పార్టీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి అజిజ్ పాషా మాట్లాడుతూ ఎంతోమంది కామ్రేడ్స్ దోపిడీ నిర్బంధాలను ఎదుర్కొంటూ భారత కమ్యూనిస్టు పార్టీనీ నిర్మిచారాని,నేటికీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా శతాబ్ది ఉత్సవాలను నిర్వహించుకుంటుందని అన్నారు. కామ్రేడ్ అందోజు రవీంద్ర చారి మాట్లాడుతూ అప్పటి బ్రిటిష్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా సంపూర? స్వాతంత్రం కోసం 1925 వ సంవత్సరంలో ఏర్పడిన కమ్యూనిస్టు పార్టీ భారతదేశానికి సంపూర? స్వాతంత్రం ఇవ్వాలని అనేక ప్రజా ఉద్యమాలు నిర్వహించిందని ఆ సందర్భంగా వేలాదిమంది కమ్యూనిస్టులు జైలు జీవితం గడిపారని అన్నారు స్వతంత్ర పోరాటంలోనూ, తెలంగాణ సాయుధ పోరాటంలోను పాల్గొని లక్షలాది ఎకరాలభూమిని పేదలకు పంచిందని, వేలాది గ్రామాలను విముక్తి చేయడంలో కమ్యూనిస్టుల పాత్ర కీలకంగా ఉందని అన్నారు. హైదరాబాద్ నగరం చుట్టూ ఇల్లులేని పేదలకు ప్రభుత్వ భూమి ఇళ్ల స్థలాల కోసం గుడిసెలు వేయించిందని వేలాది మందిని ఆశ్రయం కల్పించడంలో కమ్యూనిస్టు పార్టీ ముందుందని అన్నారు అలాంటి ఘన చరిత్ర కలిగిన కమ్యూనిస్టు పార్టీ 100 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా జనవరి 18న ఖమ్మంలో జరిగే వంద సంవత్సరాల ఉత్సవాలను బహిరంగ సభను జయప్రదం చేయడానికి లక్షలాదిగా ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.



# వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లో దుప్పట్ల పంపిణీ



**ఎల్బీనగర్ ప్రజా జ్యోతి ప్రతినిధి** వనస్థలిపురం ఏరియా హాస్పిటల్ లో జరిగినటువంటి అక్షిత ఫౌండేషన్ సేవా కార్యక్రమాలలో భాగంగ వనస్థలిపురం ఏరియా ఆసుపత్రిలోని రోగులకు మరియు సెక్యూరిటీ సిబ్బందికి దుప్పట్లు అందజేసిన అక్షిత ఫౌండేషన్ చైర్మన్ సన్నీ కుమార్ రాపాక. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం సూపరింటెండెంట్ డాక్టర్ కృష? , డా. సుధీర్ బాబు ఇంచార్జ్ నర్స్ లు, కొడారి సందీప్, సునీల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను ప్రదానం చేసిన రాష్ట్రపతి





**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపదీ ముర్ము ఈ రోజు (2025, డిసెంబ ర్ 26) న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో ప్రదానం చేశారు. ధైర్యసాహసాలు,సా మాజిక సేవ, పర్యావరణం,క్రీడల ం, కళల ం-సంస్కృతి రంగాల్లో అత్యుత్తమ ప్రదర్శన కనబరిచిన చిన్నారులకు వీటిని అందిం చారు. ఈ సందర్భంగా రాష్ట్రపతి మాట్లాడుతూ.. ప్రధానమంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను అందుకున్న వారిని అభినందించారు. ఈ పురస్కారాలు గెలుచు కున్న బాలలు తమ కుటుంబాలకు,సమాజానికి, దేశం మొత్తానికి గర్వకారణమన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న చిన్నారులకు ఈ పురస్కారాలు సూార్తినిస్తాయనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు. వారిని ప్రోత్సహించేందుకే ఈ పురస్కారాన్ని అందిస్తున్నట్టు ఆమె చెప్పారు. భారతీయులందరూ గౌరవించే సిక్కుల పదో గురువైన గురు గోవింద్ సింగ్, ఆయన నలుగురు కుమారులు దాదాపు 320 ఏళ్ల క్రితం.. సత్యం, న్యాయం కోసం పోరాడుతూ తమ ప్రాణాలను త్యాగం చేశారని రాష్ట్రపతి అన్నారు. పిన్న వయస్కులైన ఇద్దరు సాహిబ్‌జాదాల ధైర్యాన్ని దేశ, విదేశాల్లో కీర్తిస్తారని ఆమె అన్నారు. సత్యం, న్యాయం కోసం తమ ప్రాణాలను అర్పించిన బాల యోధులను ఆమె స్మరించుకున్నారు. చిన్నారుల్లో దేశభక్తి, ఉన్నత ఆదర్శాలు ఉన్నప్పుడే ఆ దేశం గొప్పగా మారు తుందని రాష్ట్రపతి అన్నారు. ధైర్యసాహసాలు, కళలు-సంస్కృతి, పర్యావరణం, ఆవిష్కరణలు, శాస్త్ర సాంకేతికత, సామాజిక సేవ, క్రీడలు తదితర రంగాల్లో చిన్నారులు అసాధారణ ప్రతిభ కనబరుస్తున్నారని ఆమె సంతోషం వ్యక్తం చేశారు. ఏడేళ్ల వాకా లక్ష్మీ ప్రాజ్ఞిక లాంటి చిన్నారుల వల్ల అంతర్జాతీయ యవనికపై చదరంగంలో శక్తిమంతమైనదిగా భారత్‌ను పరిగణిస్తున్నారని అన్నారు. తమ ధైర్యం, తెలివితేటలతో అజయ్ రాజ్, మహ్మద్ సిడాన్ పీ అనేక మంది ప్రాణాలు కాపాడారని, వారు ప్రశంసలకు అర్హులని అన్నారు. ఇతరుల ప్రాణాలను కాపాడే క్రమంలో ధైర్యవంతులైన తొమ్మిదేళ్ల వ్యోమ ప్రియ,పదకొండేళ్ల కమలేష్ కుమార్ మరణించారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో ప్రమాదకర పరిస్థితులు నెలకొన్నప్పటికీ పదేళ్ల శ్రవణ్ సింగ్ తన ఇంటికి సమీపంలోని దేశ సరిహద్దుల్లో ఉన్న భారతీయ సైనికులకు క్రమం తప్పకుండా నీరు,పాలు, లస్సీ అందించాడు. దివ్యాంగ బాలిక అయిన శివానీ హొసూరు ఉప్పర తన ఆర్థిక,శారీరక పరిమితులను అధిగమించి క్రీడా రంగంలో అదుతేమైన విజయాలను సాధించింది. పోటీ, ప్రతిభావంతులు అధికంగా ఉండే క్రికెట్ ప్రపంచంలో వైభవ్ సూర్యవంశీ తనకంటూ ఓ పేరును సంపాదించుకొని అనేక రికార్డులు నెలకొల్పాడు. ఇలాంటి ధైర్యవంతులు, ప్రతిభావంతులైన చిన్నారులు మంచి పనిని కొనసాగిస్తూ.. భారత భవిష్యత్తును ఉజ్వలంగా చేస్తారనే విశ్వాసాన్ని ఆమె వ్యక్తం చేశారు.

## ప్రభుత్వ సలహాదారుడు వేం నరేందర్ రెడ్డి కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన

**- టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి**

**- ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి**



**మహేశ్వరం, డిసెంబర్ 26,(ప్రజా జ్యోతి)**తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సలహాదారుడుసీఎం ప్రజా వ్యవహారాలు వేం నరేందర్ రెడ్డి పుట్టినరోజు సందరరేగా టీపీసీసీ ప్రధాన కార్యదర్శి మాజీ మేయర్ చిగిరింత పారిజాత నర్సింహారెడ్డి, ఏఐసీసీ విచార్ విభాగ్ కోఆర్డినేటర్ బోయపల్లి రాఘవేంద్ర రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ముందుగా వేం నరేందర్ రెడ్డి కి శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

## హిందులపై జరుగుతున్న దాడులను అరికట్టాలనీ శాంతి ర్యాలీ

**- మా సహనాన్ని పరీక్షంచ వద్దు**




**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** బంగ్లాదేశ్ లో హిందులపై జరుగుతున్న దాడులను అరికట్టాలనీ కోరారుతు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో గల మియాపూర్ డివిజన్ పరిధిలోనీ హెచ్ఎంటి కమ్యూనిటీ హాల్ నుండి వెదిరి టౌన్షిప్, వాణి నగర్ రేణుక ఎల్లమ్మ టెంపుల్ వరకు బిజెపి సీనియర్ నాయకులు,, భజరంగ్ దళ్, ఆర్ ఎస్ ఎస్, విహెచ్ పి నాయకులు,, కాలని వాసులు, ప్రజలు శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందరరేగా మియాపూర్ డివిజన్ బీజేపీ సీనియర్ నాయకులు మాట్లాడుతూ ప్రపంచ వ్యాప్తంగా హిందువులపై దాడులు పెరిగిపోతున్నాయని, మా మంచి తనాన్ని అలుసుగా తీసుకోకూడదని విజ్ఞప్తి చేశారు. హిందువులు తలుచుకుంటే ప్రపంచంలో ఏ శక్తి మమ్మల్ని ఆపలేదని అంతవరకు తెచ్చుకోకూడదని హెచ్చరించారు. బంగ్లాదేశ్ లాంటి క్రూరత్వం లాంటి దేశాలు మరికొన్ని ఉన్నాయని, అవన్నీ తమ పద్ధతులు మార్చుకోవాలని వారికి హెచ్చరికలు జారీచేస్తున్నామని తెలిపారు. ప్రపంచం మొత్తం టెక్నాలజీ వైపు పరుగులు పెడుతుంటే దాని పై దృష్టి పెట్టకుండా అమాయకులైన హిందువులపై దాడులు చేస్తే చూస్తూ ఊరుకోమని హెచ్చరించారు.

## బాకారం సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్

**ముఖ్యఅతిథిగా బాకారం 5 వ వార్డు సభ్యులు లిబాకారం సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్**






**మొయినాబాద్ డిసెంబర్ 26 ( ప్రజా జ్యోతి )**మొయినాబాద్ మండల ంలోని బాకారం గ్రామంలో సీజన్ 2 క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించారు, ఈ టోర్నమెంట్ లో మొత్తం 9 టీమ ులు పాల్గొన గా, ఓ జి ఎస్, మొదటి విజేతగా ట్రోఫీని పొందారు, ఆర్ సి, టీము రెండవ విజేతగా ట్రోఫీని అందుకున్నారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాకారం 5వ వార్డు సభ్యులు రాయనోళ్ల ఉపేందర్ యాదవ్, చేతులు మీదుగా ట్రోఫీని విజేత టీము అందజేశారు, ఈ సందరరేగా ఉపేందర్ యాదవ్ మాట్లాడుతూ... క్రీడలు ప్రోత్సహించడం వలన యువత చెడు వ్యసనాలకు బానిస కాకుండా మంచి మార్గంలో వెళ్లే అవకాశాలు ఉంటాయి, యువతకి నా వంతు సహకారం ఎల్లప్పుడూ అందిస్తానని ఉపేందర్ యాదవ్ తెలిపారు,

# హిమపాతాల వేళ మధుర స్మృతుల హేల

**- ఫిబ్రవరి 28 2026 వరకు వింటర్ ఇన్ మాస్కో సంబరాలు**

**- మాస్కోకు క్యూ కడుతున్న భారతీయ పర్యాటకులు**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** మంచు దుప్పటి కప్పుకున్న వీధులు, రంగు రంగుల దీపకాంతులతో మెరిసే నగరం,ఇక్కడ ప్రతి అడుగు ఒక అదుతేం,ప్రతి వీధి ఒక జ్ఞాపకం.. ఇదే మాస్కోకు భారతీయ పర్యాటకులను విశేషంగా ఆకర్షిస్తుందనడంలో ఎటువంటి సందేహం లేదు. భారతీయ పర్యాటకుల్లో మాస్కోకు ఆదరణ పెరుగుతోంది. 2025 మొదటి ఆరు నెలల్లోనే భారత్ నుంచి మాస్కోకు వచ్చిన పర్యాటకుల సంఖ్య గత ఏడాదితో పోలిస్తే 43 శాతం పెరిగింది.వేసవి కాలం పర్యాటకుల గరిష్ట సీజన్గా చెప్పవచ్చు.ఇటీవల కాలంలో శీతాకాల మాస్కో మాయాజాలాన్ని ఆస్వాదించేందుకు ఎంతో మంది భారతీయులు ముందుకు వస్తున్నారు. మాస్కో శీతాకాల ఉత్సవాలకు కేంద్ర బిందువుగా నిలిచే వింటర్ ఇన్ మాస్కో నగర కార్యక్రమం డిసెంబర్ 1,2025 నుంచి ఫిబ్రవరి 28, 2026 వరకు కొనసాగనుంది.రాజధాని అంతటా ఏర్పాటు చేసే 400కు పైగా ఉత్సవ వేదికల్లో వెయ్యికి పైగా కార్యక్రమాలు జరగనున్నాయి.సృజనాత్మక వర్క్షాపులు, సేవా కార్యక్రమాలు,ఆహార రుచుల పరిచయాలు, నాట్య, నాటక ప్రదర్శనలు,బహిరంగ వేడుకలు ఇలా అనేక అనుభూతులతో మాస్కో శీతాకాలం సందడిగా మారనుంది. భారతీయ ట్రావెల్ కంపెనీల ప్రకారం.. న్యూ ఇయర్ సందరరేగా మాస్కో ఇప్పటికే అత్యంత ప్రియమైన పండుగ గమ్యస్థానాల్లో ఒకటిగా నిలిచింది. మెరిసే దీపాల అలంకరణ, మంచుతో కప్పబడిన వీధులు, ఆత్మీయ రష్యన్ ఆతిథ్యం పర్యాటకులకు మర్చిపోలేని అనుభూతిని అందిస్తుంది. మాస్కో ఏడాది పొడవునా పర్యాటకులకు అనుకూలమైన నగరం. వందలాది పండుగలు, సాంస్కృతిక కార్యక్రమాలు, ప్రత్యేక అనుభూతులను అందించే ఈవెంట్లు ఇక్కడ నిరంతరం జరుగుతూ ఉంటాయి. భారతీయ పర్యాటకులకు మాస్కోలో శీతాకాలం అంటే నిజంగా ఒక అదుతేంలా కనిపిస్తుంది. అలంకరణలు, కేఫేలు, మంచుతో కప్పబడిన నడక దారులు, మార్కెట్లు, ఇండోర్ – అవుట్డోర్ వినోద కార్యక్రమాలతో మాస్కో శీతాకాలాన్ని మరపురాని అనుభూతిగా మారుస్తున్నాయి. వింటర్ ఇన్ మాస్కో లో ప్రధాన ఆకర్షణగా నిలిచేది జర్నీ టు క్రిస్మస్ పండుగ. ఇది నగరాన్ని వెలుగులతో నిండిన పండుగ ప్రపంచంగా మార్చింది. సంగీతం, నాట్య ప్రదర్శనలు, సంప్రదాయ ఉత్సవాలతో పర్యాటకులను మంత్రముగ్ధులను చేస్తుంది. ఇది నగరమంతా 35 వేదికల్లో విద్యా, వినోద కార్యక్రమాలతో అలరించనుంది. ఇందులో 6,400కు పైగా మాస్టర్ క్లాసులు, 4,900 గంటలకు పైగా క్రీడా కార్యకలాపాలు, 1,700కు పైగా న్యూ ఇయర్ ప్రదర్శనలు సందర్శకులను ఆకట్టుకోనున్నాయి. సేవా కార్యక్రమాలకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ ఈ ఉత్సవాన్ని నిర్వహిస్తున్నారు. మెరిసే పండుగ అలంకరణలు, వెలుగులతో మెరిసే వీధులు, ఇంటరాక్టివ్ ఇన్స్టాలేషన్లు, వర్క్షాపులు, సంప్రదాయ సెలవు కార్యకలాపాలు మాస్కో అంతటా నిజమైన క్రిస్మస్ మాయాజాలాన్ని సృష్టించనున్నాయి. శీతాకాలంలో మాస్కో ప్రజలు ఎక్కువగా ఇష్టపడే వినోదాల్లో ఐస్ స్కేటింగ్ ఒకటి. ఈ ఏడాది నగరంలో 26 ఐస్ స్కేటింగ్ రింక్‌లు ప్రారంభం కానున్నాయి. సంప్రదాయ రష్యా సాంస్కృతిక సంపదను దగ్గరగా అనుభవించాలనుకునే సందర్శకులకు ఈ శీతాకాలం విశేష అవకాశాలను అందిస్తుంది. మాస్కో ఎస్టేట్స్ ఫెస్టివల్లో నగరంలోని 15 చారిత్రక మాన్షన్లు, రాజవంశీయ ఎస్టేట్లు ఒకే వేదిక పైకి వస్తాయి. ప్రతి ప్రాంగణంలో నాటక ప్రదర్శనలు, కథన ప్రదర్శనలు, కుటుంబాల కోసం క్వెస్ట్‌లు ఏర్పాటు చేస్తారు. చారిత్రక వేషధారణలో నటులు 18వ, 19వ శతాబ్దాల రష్యా ఉన్నత వర్గ జీవన దృశ్యాలను పునఃసృష్టిస్తూ సందర్శకులను ఆ కాలంలోకి తీసుకెళ్లే అనుభూతిని కలిగిస్తారు. ఆత్మీయ అనుభూతిని అందించే ప్రత్యేక ఆకర్షణ 'మాస్కో టీ టైమ్'. ఇది మాస్కోకు శతాబ్దాలుగా కొనసాగుతున్న టీ సంస్కృతిని వేడుకగా జరుపుకునే నగరవ్యాప్త కార్యక్రమం. హోటళ్లు, కేఫేలు, సాంస్కృతిక వేదికల్లో సంప్రదాయ సమోవార్ టీ కార్యక్రమాలు, సంప్రదాయ పేస్ట్రీలపై వర్క్షాపులు నిర్వహిస్తారు. రోజువారీ జీవితంలో టీకి ప్రత్యేక స్థానం ఇచ్చే భారతీయ పర్యాటకులకు, ఈ సంప్రదాయం ఒక భావోద్వేగ అనుబంధాన్ని కలిగించే అనుభూతిగా మారుతుంది. చలికాలం ఉషో?గ్రతలు తగ్గినప్పుడు మాస్కో పర్యాటకులకు ఇండోర్ అనుభూతులు అందిస్తుంది. మాస్కోలోని ప్రపంచ ప్రఖ్యాత మ్యూజియంలు చలిని తప్పించుకునేందుకు అదుతేమైన ఆశ్రయంగా నిలుస్తాయి. ట్రెట్యాకోవ్ గ్యాలరీ, పుష్కిన్ ఫైన్ ఆర్ట్స్ మ్యూజియం, క్రెమ్లిన్ ఆర్మరీలు ప్రపంచ కళాఖండాలు, అరుదైన పురావస్తు సంపద, ఐకాన్లు, విలువైన ఆభరణాల సేకరణలు, అలంకార కళా వస్తువులను సందర్శకులకు పరిచయం చేస్తాయి. ఇవి శీతాకాలంలో మధ్యాహ్న సమయంలో చక్కని అనుభూతిని అందిస్తాయి. శీతాకాలంలోనే రష్యా ప్రఖ్యాత బాలే నృత్య సంప్రదాయాలను ఆస్వాదించేందుకు ఇదే సరైన సమయం. మాస్కో చారిత్రక థియేటర్లలో ప్రదర్శించే 'ది నట్‌క్రాకర్', 'స్వాన్ లేక్', 'స్లీపింగ్ బ్యూటీ' వంటి బాలే ప్రదర్శనలు శీతాకాల మాయాజాలాన్ని, కళాత్మక వైభవాన్ని సంపూర?ంగా అనుభూతి పరుస్తాయి. కుటుంబాలతో వచ్చిన వారికి విహారాన్ని కోరుకునే వారికి కూడా మాస్కోలో వేడిమి నిండిన వినోదాలు లభిస్తాయి. యూరప్‌లోనే అతి పెద్ద ఇండోర్ అమ్యూజ్‌మెంట్ పార్క్ డ్రీమ్ ఐలాండ్ లో అన్ని వయసుల వారికి అనువైన థీమ్ జోన్లు, రైడ్లు, ఆకర్షణలు కలవు. వేడిమితో కూడిన రాడిసన్ రివర్ క్రూయిజ్ ద్వారా మాస్కో నదిపై ప్రయాణిస్తూ పానోరమిక్ బోటులో కూర్చునే నగరపు వెలుగులతో మెరిసే స్కైలైన్‌ను ఆస్వాదించవచ్చు. షాపింగ్ మాల్స్, డిజైనర్ మార్కెట్లు విలాసవంతమైన బొటిక్‌ల నుంచి సీజనల్ గిఫ్ట్‌ల వరకు అన్నీ పర్యటనను సంపూరంగా మారుస్తాయి.

# ఫ్రెండ్స్ వెల్ఫర్ అసోసియేషన్ కొమిరిశెట్టి ఫౌండేషన్ ముగ్గుల పోటీలు

**- తాడి బోయిన రామస్వామి**



**శేరిలింగంపల్లి,డిసెంబర్ 26 (ప్రజాజ్యోతి):** మన సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతీకలే పండుగలు. సంక్రాంతి పర్వదినాన్ని పురస్కారించుకొని ఫ్రెండ్స్ వెలేరే అసోసియేషన్ మరియు కొమిరిశెట్టి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శేరిలింగంపల్లి జంట సర్కిళ్ళ పరిధిలో గల 35 కాలనీలలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరుగుతుంది. ప్రతి కాలనీలో పోటీలలో గెలుపొందిన వారికి ప్రథమ, ద్వితీయ, తృతీయ మరియు 5 ప్రోత్సాహక బహుమతులు అందజేయడం జరుగుతుంది. దీనిలో భాగంగా ఈరోజు హాఫీజ్ పేట విలేజిలో మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించడం జరిగింది. విజేతలకు బహుమతి ప్రదానం చేసిన అనంతరం కొమిరిశెట్టి ఫౌండేషన్ అధ్యక్షులు కొమిరిశెట్టి సాయిబాబా, ఫ్రెండ్స్ వెలేరే అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవులు మాట్లాడుతూ... పరిశుభ్రత,ఆరోగ్యం, అలంకరణల మేళవింపే ముగ్గులు అని అన్నారు. ఈ పోటీల వలన మహిళలలో ఉన్న సృజనాత్మక శక్తి వెలికి రావడానికి అవకాశం ఉంటుంది. పట్టణీకరణ నేపథ్యంలో అపార్టుమెంట్ల సంస్కృతి పెరిగిన తరువాత భారతీయ సంస్కృతి,సంప్రదాయాలు నానాటికి కనుమరుగవుతున్నాయి. నేటి యువతరంకూడా మన ప్రాచీన సంస్కృతి, సంప్రదాయాలు కొనసాగించేందుకై ఈ పోటీలు నిర్వహిస్తున్నాము అని అన్నారు. ఈ ముగ్గుల వలన పరిసరాలు పరిశుభ్రతగా ఉంటాయి. గోమయంతో కళ్ళాపి జల్లి బియ్యపుపిండితో ముగ్గులు వేయడం వలన బియ్యపు పిండి తినడానికి చీమలు చేరతాయి. ఆ విధంగా చీమలు క్రిమి కీటకాదులు ఇంటిలోనికి రాకుండా అడ్డుకుంటాయి. ఈ ముగ్గులు వేసే ప్రక్రియలో మహిళలు అనేక శరీరక భంగిమలలో పనిచేయవలసి ఉంటుంది. ఈ వ్యాయామ ప్రక్రియ వలన మహిళలలో అనేక గరకోశ వ్యాధులు రాకుండా ఉండేందుకు అవకాశం ఉందని వైద్యులు తెలిపారు. కావున ప్రతి మహిళ కూడా ప్రత్యేకించి ఈ ధనుర్మాసం మొత్తం నెలరోజులు అత్యంత ఉత్సాహంగా వేకువ ఝామున లేచి ముగ్గులు వేయడం ప్రారంభిస్తారు అని అన్నారు. ఈ పోటీలలో విజయలక్ష్మి మరియు రమ్య విజేతలను ఎంపిక చేశారు. ఈ పోటీలలో 25 మంది మహిళలు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక మహిళా నాయకురాలు ఆషా,రాధ ఫ్రెండ్స్ వెలేరే అసోసియేషన్ సభ్యుడు అమ్మయ్య చౌదరి తదితరులు పాల్గొన్నారు.

# దౌర్జన్యంగా సీసీ రోడ్ ను తవ్విన వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలి

- బంగారు గళ్ళ లాజర్ వత్తుల రఘుపతి అల్లే కుమార్
- అక్రమ డ్రైనేజీ మురుగునీరు కారణంగా హరిజన బస్తీలు ఆగమాగం
- మురుగునీరు దుర్వాసన భరించలేకపోతున్న హరిజన బస్తీ వాసులు
- సెప్టిక్ ట్యాంక్ లు నిర్మించకుండా బయటకు మురుగు నీరు వదులుతున్న
- పోతర్ల సంగయ్య యాదవ్ కన్వెన్షన్ యజమాన్యం





**మహేశ్వరం మహేశ్వరం 25, (ప్రజా జ్యోతి)** మహేశ్వరం 4,5,6,7 వార్డుల హరిజన బస్తీలకు మురుగునీరు పారుతుండటంతో వాసన భరించలేక హరిజన బస్తీల ప్రజలు ఇబ్బంది పడుతున్నారని బంగారు గళ్ళ లాజర్ వత్తుల రఘుపతి అల్లే కుమార్ అన్నారు. ఈ సందరరేగా వారు మాట్లాడుతూ మహేశ్వరం మండల కేంద్రంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా పోతర్ల సంగయ్య కన్వెన్షన్‌లో అక్రమంగా నిర్మించిన అండర్ డ్రైనేజీ మూరుగునీరు 4,5,6,7 వార్డుల హరిజన బస్తీల చిన్న డ్రైనేజీలలోకి వదులుతున్నారు. సెప్టిక్ ట్యాంక్‌లు నిర్మించకుండా ఈ మలినాలు బస్తీల్లోకి చేరడంతో గ్రామస్థులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పీఎస్ వై కన్వెన్షన్ యజమానులు పి. అంబయ్య యాదవ్, పి. శ్రీనివాస్ యాదవ్, పి. శ్రీశైలం యాదవ్‌లు మహేశ్వరం పులిమామిడి రోడ్డు (ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనా సీసీ రోడ్)ను దౌర్జన్యంగా తవ్వి మూరుగునీటి డ్రైనేజీ దారి చేస్తున్నారు. ఆర్ అండ్ బి, పంచాయతీరాజ్ చట్టాల ప్రకారం వీరిపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు డిమాండ్ చేస్తున్నారు. ఈ కార్యక్రమంలో బంగారు గళ్ళ లాజర్, వత్తుల రఘుపతి, అల్లే కుమార్, గద్దగుటి జంగయ్య, పుట్లగారి చందు, తదితరులు పాల్గొని అధికారులు వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ అక్రమాల వల్ల బస్తీల్లో ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయని వారు ఆందోళన వ్యక్తం చేశారు. అధికారులు వెంటనే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు.


## జేబీ ఆర్ ఈసి హాస్టల్ భోజనంలో

# పురుగుల కలోకలం

- పురుగుల రుచులు చూపిస్తున్న హాస్టల్ యాజమాన్యం
- ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్స్ కన్నెత్తి చూడని వైనం
- ఎన్ ఎస్ యు ఐ రాష్ట్ర నాయకులు దేవరాల రాకేష్ యాదవ్
- ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు తక్షణమే హెూటల్స్ హాస్టల్స్ తనిఖీ చేయాలి







**మొయినాబాద్ డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని యెన్కెపల్లి రెవెన్యూ గల జే బి ఆర్ ఈ సి, కళాశాలలో గల హాస్టల్ లో శుక్రవారం మధ్యాహ్నం భోజనం చేస్తుండగా, విద్యార్థులకు పురుగుల కలోకలం, ఇది కేవలం హాస్టల్ యజమాన్యం నిర్లక్ష్యం, వలన విద్యార్థుల ప్రాణాలను ప్రమాదంలోకి నెట్టి ఘోర నేరం, లక్షల రూపాయలు ఫీజులు వసూలు చేస్తూ, తల్లిదండ్రుల నమ్మకాన్ని దోచుకుంటూ, విద్యార్థులకు నాణ్యమైన భోజనం పెట్టకపోవడం, యజమాన్యం నిర్లక్ష్యం, ఫుడ్ సేఫ్టీ ఆఫీసర్లు తనిఖీ చేయకపోవడం, మొదటి కారణం, కాలేజ్ యజమాన్యం విద్యను వ్యాపారంగా మార్చి విద్యార్థులను బలి పశువులుగా మారుస్తుంది, ఇలాంటి హాస్టల్స్ వల్ల విద్యార్థులకు అనారోగ్యానికి గురైతే, దానికి బాధ్యత ఎవరు వహిస్తారు, వెంటనే రంగారెడ్డి జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారులు ఇలాంటి అపరిశుభ్రంగా ఉన్న హాస్టలను, హెూటల్స్ ని తనిఖీ చేయాలి, శుభ్రం లేని హెూటల్స్ ని సీజ్ చేయాలి, దేవరాల రాకేష్ యాదవ్, ఈ విషయంలో అధికారులు స్పందించకపోతే ఎన్ ఎస్ యు ఐ తెలంగాణ ఆధ్వర్యంలో కాలేజ్ ఎదుట భారీ ఆందోళన రోడ్డుపై, ధర్నాలు చేయడం జరుగుతుంది,

## పరిగి మున్సిపాలిటీని అన్ని రంగాల్లో అభివృద్ధి చేస్తా - ఎమ్మెల్యే టిఆర్ఆర్



**పరిగి, డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి)** పరిగి మున్సిపల్ బిసి కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే డాక్టర్ టి రామ్మోహన్ రెడ్డి మున్సిపల్ నిధుల ద్వారా 9 లక్షల వ్యయం తో సి సి రోడ్డు పనులను స్థానిక నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈ సందరరేగా ఎమ్మెల్యే టిఆర్ఆర్ మాట్లాడుతూ ఇప్పటికే మున్సిపల్ లో పలు అభివృధ్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగింది అని సుమారు 50 కోట్ల రూపాయలతో రోడ్లకు అలాగే మురుగు కాలువలకు నిధులు మంజూరు అయ్యి టెండర్ దశలో ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు ఎర్రగడ్డ పల్లి కృష? ఏయంసి చైర్మన్ పరశురాం రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ చెక్కును పంపిణీ చేసిన మండల అధ్యక్షులు వెంకటేశం



**బంట్వారం,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** బంట్వారం మండల కేంద్రానికి చెందిన కుమ్మరి రాములు కి శుక్రవారం నాడు తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ వికారాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే గడ్డం ప్రసాద్ కుమార్ ఆదేశానుసారంగా ముఖ్యమంత్రి సహాయ నిధి కింద 87500 వచ్చిన చెక్కును కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ నాయకులు లబ్ధిదారునికి చెక్కును అందజేశారు, ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ,,, రాష్ట్రప్రభుత్వం ప్రవేశపెట్టిన సీఎం రిలీఫ్ ఫండ్ ఆపదలో ఉన్న పేదవారి దవఖాన ఖర్చులకు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నుర్నంపల్లి నర్సింలు, ఆలంపల్లి శ్రీనివాస్, లక్ష్మయ్య, సాగర్, యువ నాయకులు దొరేటి సుధాకర్, రాజు, రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## బంట్వారంలో గడ్డం శైలజ కి ఘన నివాళులు



**బంట్వారం,డిసెంబర్ 26 (ప్రజా జ్యోతి):** తెలంగాణ శాసనసభాపతి గడ్డం ప్రసాద్ కుమార్ సతీమణి స్వర్గీయ గడ్డం శైలజ 5వ వర్ధంతి సందరరేగా మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నివాళులర్పించారు, ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోచారం వెంకటేశం, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు నుర్నంపల్లి నర్సింలు, పురుషోత్తం రెడ్డి, ఆలంపల్లి శ్రీనివాస్, లక్ష్మయ్య, దొరేటి సుధాకర్, రాజు, రమేష్ తదితరులు పాల్గొన్నారు.